విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999



# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక


## హిందూ మహాసముద్రంలో భూకంపం!



హిందూ మహాసముద్రంలో శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత (ఏప్రిల్ 5, 2026) భూకంపం సంభవించడంతో ఇండోనేషియా,

మిగతా 2వ పేజీలో..

సంపుటి : 14 • సంచిక : 83 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi సోమవారం 6 ఏప్రిల్ 2026 • పేజీలు : 8 • వెల 2/-

# యుద్ధం మధ్యలోనూ సురక్షితంగా తీరం చేరిన 8 భారీ నౌకలు!



అమెరికా, ఇజ్రాయెల్ మరియు ఇరాన్ మధ్య కొనసాగుతున్న భీకర పోరు ప్రపంచ ఇంధన రవాణాను అతలాకుతలం చేస్తోంది. ముఖ్యంగా ప్రపంచ చమురు రవాణాకు జీవనాడి అయిన హార్మూజ్ జలసంధిపై ఇరాన్ కఠిన ఆంక్షలు విధించడంతో అనేక దేశాల నౌకలు నిలిచిపోయాయి. అయితే, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ భారతదేశం అసాధారణ విజయాన్ని సాధించింది. ఇప్పటివరకు ఏ దేశానికి సాధ్యం కాని రీతిలో ఏకంగా 8 భారీ భారతీయ నౌకలు ఈ ప్రమాదకర జలసంధి గుండా ప్రయాణించి, లక్షల టన్నుల ఇంధనాన్ని సురక్షితంగా స్వదేశానికి చేర్చాయి.

**ఇరాన్ అల్టిమేటం.. భారత్‌కు గ్రీన్ సిగ్నల్**

ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఈ యుద్ధం కారణంగా హార్మూజ్ జలసంధిలో రాకపోకలు దాదాపు స్తంభించిపోయాయి. అమెరికా, ఇజ్రాయెల్ నౌకలకు ప్రవేశం లేదని ఇరాన్ ప్రకటించినప్పటికీ, భారత ప్రభుత్వ నిరంతర దౌత్య చర్చల ఫలితంగా మన నౌకలకు మార్గం సుగమమైంది. తమకు శత్రుత్వం లేని దేశాల నౌకలకు మరియు తమ నిబంధనలకు సహకరించే దేశాలకు అనుమతిస్తామని ఇరాన్ అంతర్జాతీయ సముద్రయాన సంస్థ కు స్పష్టం చేసింది. ఈ క్రమంలో మిత్రదేశమైన భారత్‌కు ఇరాన్ ప్రత్యేక వెసులుబాటు కల్పించడం గమనార్హం.

**లక్షల టన్నుల ఇంధనం.. భారత తీరాలకు రక్షణగా యుద్ధ నౌకలు**

మార్చి నెలలో వరుసగా భారత నౌకలు ఇంధన నిల్వలతో స్వదేశానికి చేరుకున్నాయి. మార్చి 16, 17 తేదీల్లో ఎంటీ శివాలిక్, ఎంటీ నందాదేవి నౌకలు గుజరాత్‌లోని ముంద్రా, కాండ్లా పోర్టులకు చేరుకోగా, మార్చి 26 నుండి 28 మధ్య పైన్ గ్యాస్, జగ్ వసంత్ నౌకలు దాదాపు 92,612 టన్నుల ఎల్‌పీజీని తీసుకువచ్చాయి. అలాగే యూఏఈ నుండి 80,886 టన్నుల ముడి చమురుతో వచ్చిన

మిగతా 2వ పేజీలో..

## గ్రామాల అభివృద్ధికి దృష్టి సారించాలి !



రైజింగ్ తెలంగాణ, ట్రీ మిలియన్ ఎకానమీ... ఇవన్నీ వినడానికి బాగానే ఉన్నా..ఆచరణలో పట్టుదల ముఖ్యం. ఎపిలో స్వర్ణగ్రామం, స్వర్ వార్డులు అంటూ కొత్త పేర్లతో ఊదరగొడుతున్నారు. గ్రామాలు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు. ఎంతసేపు పల్లెలను విస్మరించి, పట్టణాలకే పెద్దపీట వేయడం సరికాదు. గ్రామాల అవసరాలను గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ ఆధిపత్యంలోనే ఉన్నాయి. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి విషయంలో అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. గ్రామాల్లో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్యం వట్టి సమస్యలపై ఇరు రాష్ట్రాల సిఎంలు శ్రమించాలి. ఉచిత పథకాలు పెరిగినా కొద్దీ గ్రామాల్లో కూలీల కొరత ఏర్పడుతోంది. పనిచేసే కూలీలు దొరక్క రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి ప్రజలు బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు భాగస్వాములను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను అభివృద్ధి చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ప్రభుత్వంపై

మిగతా 2వ పేజీలో..

## వాషింగ్టన్ మేయర్ రేసులో భారత సంతతి మహిళ.. ఎవరీ రిని సంపత్?




అమెరికా రాజకీయాల్లో భారత సంతతి మహిళ రిని సంపత్ సరికొత్త చరిత్ర సృష్టించారు. వాషింగ్టన్ డీసీ మేయర్ రేసులో నిలిచిన తొలి దక్షిణాసియా వ్యక్తిగా ఆమె రికార్డు నెలకొల్పారు. 2026 మేయర్ ఎన్నికల ప్రైమరీ బ్యాలెట్‌లో చోటు దక్కించుకోవడానికి అవసరమైన అర్హతను సాధించినట్లు ఆమె అధికారికంగా ప్రకటించారు.

**చరిత్ర సృష్టించిన రిని సంపత్**

తమిళనాడులోని తేనిలో జన్మించిన

మిగతా 2వ పేజీలో..

## మింత్రా సీఈఓ నందితా సిన్హా రాజీనామా! కొత్త బాస్‌గా షారన్ పైస్?



Myntra

ప్రముఖ ఆన్‌లైన్ ఫ్యాషన్ రిటైలర్ మింత్రా నాయకత్వంలో కీలక మార్పు చోటు చేసుకోనుంది. గత కొన్నేళ్లుగా సంస్థను విజయవంతంగా నడిపిస్తున్న సీఈఓ నందితా సిన్హా తన పదవికి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది. ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ ఐపీఓకు సిద్ధమవుతున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. నందితా సిన్హా

మిగతా 2వ పేజీలో..

## విదేశాలకు వెళ్లిన అర్చకులు గర్భగుడిలోకి వెళ్లకూడదు




ఆంధ్రప్రదేశ్ హైకోర్టు దేవాలయాల పవిత్రత మరియు అర్చకుల నియమావళిపై ఒక కీలకమైన ఆదేశాన్ని జారీ చేసింది. విదేశీ యానం చేసిన అర్చకులు దేవాలయాల్లోని ప్రధాన గర్భాలయాల్లోకి ప్రవేశించి పూజలు చేయడానికి వీలు లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. దేవాదాయ శాఖ జారీ చేసిన సర్క్యులర్లు మరియు శృంగేరి శారదా పీఠం అందించిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా అమలు చేయాలని దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి మరియు కమిషనర్‌లకు హైకోర్టు దిశానిర్దేశం చేసింది. జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఈ మేరకు ఉత్తర్వులు వెలువరించారు.

**శృంగేరి పీఠం మార్గదర్శకాలు.. నిబంధనలు ఉల్లంఘిస్తే కుదరదు**

విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానానికి చెందిన పారాయణదారు సుబ్రహ్మణ్యం సోమయాజి దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ సందర్భంగా ఈ ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. శృంగేరి శారదా పీఠం జగద్గురువులు శ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారు అందించిన ప్రామాణికం ప్రకారం.. నిత్యం త్రికాల సంధ్యావందనం, వేదాధ్యయనం

మిగతా 2వ పేజీలో..

## నూతన హైకోర్టు బుద్వేలు..జస్టిస్ సూర్యకాంత్, సీఎం శంకుస్థాపన!

తెలంగాణ రాష్ట్ర న్యాయ వ్యవస్థలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని బుద్వేలులో నిర్మిస్తున్న నూతన హైకోర్టు సముదాయంలో రెండవ దశ పనులకు ఆదివారం అధికారికంగా అంకురార్పణ జరిగింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని, న్యాయమూర్తుల కోసం నిర్మించనున్న అత్యాధునిక క్వార్టర్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ భవన సముదాయం పూర్తయితే న్యాయమూర్తులకు మరియు సిబ్బందికి మెరుగైన వసతులు అందుబాటులోకి రానున్నాయి.

**సీఎం రేవంత్ రెడ్డి మరియు న్యాయమూర్తుల సమక్షంలో వేడుక**

ఈ శంకుస్థాపన కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, పలువురు సుప్రీంకోర్టు మరియు హైకోర్టు న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. అత్యాధునిక సాంకేతికత మరియు అంతర్జాతీయ ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ నూతన భవన నిర్మాణం, రాష్ట్ర న్యాయ వ్యవస్థకు అవసరమైన మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయనుంది.

**న్యాయ వ్యవస్థకు అత్యాధునిక వసతులు**

బుద్వేలులో సుమారు వందల ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ హైకోర్టు ప్రాంగణం భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడింది. కేవలం కోర్టు గదులే కాకుండా, న్యాయమూర్తుల నివాసాలు, న్యాయవాదుల కోసం ప్రత్యేక చాంబర్లు, మరియు భక్తులకు, సందర్శకులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలను ఇక్కడ కల్పిస్తున్నారు. ఈ రెండవ దశ పనుల ప్రారంభంతో నిర్మాణ ప్రక్రియ మరింత వేగవంతం కానుంది.



## “భారత్‌తో యుద్ధాన్ని కోల్‌కతా వరకు తీసుకెళ్తాం”!

### ఖవాజా ఆసిఫ్

పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ భారత్‌ను ఉద్దేశించి చేసిన “కోల్‌కతా” వ్యాఖ్యలు ఇప్పుడు రెండు దేశాల మధ్య తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. తన దేశం ఎదుర్కొంటున్న భారీ ఆర్థిక సంక్షోభం, ఆకాశాన్నంటుతున్న

మిగతా 2వ పేజీలో..



## సింగరేణి కార్మికులకు శుభవార్త

### సహజరణానికి కూడా పదిలక్షల బీమా

హైదరాబాద్,ఏప్రిల్4(ఆర్ఎన్ఎ): సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్మికుల సంక్షేమం దిశగా మరో కీలక అడుగు పడింది. సింగరేణి యాజమాన్యం తీసుకున్న ప్రత్యేక చొరవతో, కార్మికులకు లభించే బీమా సౌకర్యం ఇప్పుడు మరింత విస్తృతమైంది. ఇకపై ప్రమాదవశాత్తు జరిగే మరణాలకే కాకుండా, సహజ మరణానికి కూడా రూ. 10 లక్షల ఉచిత బీమా పథకాన్ని అమలు చేయాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. సాధారణంగా బ్యాంకులు ప్రమాద బీమాను మాత్రమే అందిస్తుంటాయి. అయితే, సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం

మిగతా 2వ పేజీలో..

## ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ జగన్



ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ సోదరులు జరుపుకుంటున్న ఈస్టర్ పండుగను పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తన సందేశాన్ని పంపారు. ఈ పండుగ మానవాళికి ఇచ్చే గొప్ప సందేశాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏసుక్రీస్తు పునరుత్థానం అనేది సత్యం మరియు కరుణకు ఉన్న శక్తిని చాటిచెబుతుందని ఆయన పేర్కొన్నారు.

**ప్రతి ఇంట్లో సుఖశాంతులు నిండాలి.. జగన్ ట్వీట్**

సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా జగన్

మిగతా 2వ పేజీలో..

# హిందూ మహాసముద్రంలో భూకంపం!

**మొదటి పేజీ తరువాయి..**

శ్రీలంకతో పాటు ఆగ్నేయాసియా దేశాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. ముఖ్యంగా సుమత్రా దీవులకు సమీపంలో భూమి కంపించడంతో తీర ప్రాంత దేశాలు అప్రమత్తమయ్యాయి.

**భూకంప కేంద్రం, తీవ్రత**

నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ అందించిన సమాచారం ప్రకారం. తీవ్రత రిక్టర్ స్కేల్ పై 4.2 గా రికార్డయింది. ఇండోనేషియా సమీపంలోని ప్రఖ్యాత తీర ప్రాంత నగరం బందా ఏక్ కు సమీపంలో హిందూ మహాసముద్రంలో భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ తెలిపింది. ఉపరితలం నుంచి 90 కిలోమీటర్ల దిగవన టెక్టానిక్ ప్లేట్స్ లల్లో చోటు చేసుకున్న కదలికల వల్ల భూమి కంపించినట్లు వివరించింది.

5.305 అక్షాంశం, 93.972 రేఖాంశం వద్ద గల ప్రాంతాన్ని భూకంప కేంద్రంగా గుర్తించింది.అండమాన్ నికోబార్ ద్వీప సముదాయం, క్యాంప్ బెల్ బే కు 189 కిలోమీటర్ల దూరంలో ఉంటుందీ ఏరియా. దీని ప్రభావంతో బందా ఏక్, ఇందిరా పాయింట్ వంటి తీరాల్లో అలజడి రేగింది. కెరాటలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. బందా ఏక్ వద్ద సముద్రం కొంత ముందుకు చొచ్చుకు వచ్చింది. ఈ భూకంపం వల్ల ఇప్పటివరకు ప్రాణ, ఆస్తినష్టం సంభవించినట్లు వార్తలు అందలేదు.

# యుద్ధం మధ్యలోనూ సురక్షితంగా తీరం చేరిన 8 భారీ నౌకలు!

**మొదటి పేజీ తరువాయి..**

'జగ్ లాడ్కీ' కూడా సురక్షితంగా తీరం చేరింది. ఈ వాణిజ్య నౌకలకు ఎటువంటి ముప్పు వాటిల్లకుండా భారత నౌకాదళ యుద్ధ నౌకలు నిరంతరం పహారా కాస్తూ రక్షణ కల్పించడం విశేషం.

**బాబ్ ఎల్-మందేబ్ జలసంధిపై నీలినీడలు.. ప్రపంచ వాణిజ్యానికి ముప్పు?**

హార్మూజ్ జలసంధిని దిగ్బంధించిన ఇరాన్, ఇప్పుడు మరో కీలకమైన బాబ్ ఎల్-మందేబ్ జలసంధిపై కన్నేసినట్లు తెలుస్తోంది. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాఘేర్ గాలిబాఫ్ సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు ఈ అనుమానాలకు బలాన్నిస్తున్నాయి. గోధుమలు, బియ్యం, చమురు రవాణాలో ఈ మార్గం వాటా గురించి ఆయన ప్రస్తావించడం అంతర్జాతీయ సమాజాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. ఒకవేళ ఈ మార్గాన్ని కూడా ఇరాన్ మూసివేస్తే ప్రపంచ సరఫరా గొలుసు పూర్తిగా కుప్పకూలే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# విదేశాలకు వెళ్లిన అర్చకులు గర్భగుడిలోకి వెళ్లకూడదు

**మొదటి పేజీ తరువాయి..**

మరియు కఠిన ఆధ్యాత్మిక క్రమశిక్షణ పాటించేవారు మాత్రమే గర్భాలయ పూజలకు అర్హులు. విదేశాలకు వెళ్లిన వారు మన సనాతన సంప్రదాయాలకు భిన్నంగా క్షవరం చేయించుకోవడం లేదా జుట్టు కత్తిరించుకోవడం వంటివి చేస్తే, వారు గర్భగుడిలో పూజలు చేసే అర్హతను కోల్పోతారని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు.

**వెలుపలి పూజలకే అనుమతి.. గర్భాలయంలోకి నో ఎంట్రీ**

ఒకవేళ అర్చకులు అనివార్య కారణాల వల్ల విదేశాలకు వెళ్లాల్సి వస్తే, వారు తిరిగి వచ్చిన తర్వాత కేవలం దేవాలయం వెలుపల జరిగే వ్రతాలు, ఉత్సవాలు లేదా ఇతర పూజా కార్యక్రమాల్లో మాత్రమే పాల్గొనాల్సి ఉంటుంది. అంతేకాని, పవిత్రమైన గర్భాలయంలోకి వెళ్లి మూలవిరాట్టుకు పూజలు చేసేందుకు వారికి అనుమతి ఉండదు. 2010లో దేవాదాయ శాఖ జారీ చేసిన ధార్మిక పరిషత్ సర్క్యులర్‌ను ఇప్పటికీ చాలా చోట్ల తుంగలో తొక్కుతున్నారని, దానిని కచ్చితంగా అమలు చేయాలని కోర్టు ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ మార్గదర్శకాలను అనుసరించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని కోర్టుకు విన్నవించింది.

# మింత్రా సీఈఓ నందితా సిన్హా రాజీనామా! కొత్త బాస్‌గా షారన్ పైస్?

**మొదటి పేజీ తరువాయి..**

స్థానంలో షారన్ పైస్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. దాదాపు 13 సంవత్సరాల క్రితం ఫ్లిప్‌కార్ట్ గ్రూపులో చేరిన నందితా సిన్హా, 2022లో మింత్రా సీఈఓగా బాధ్యతలు చేపట్టారు.దీనితో పాటు ఫ్లిప్‌కార్ట్ ఫ్యాషన్‌కు కూడా అదనపు బాధ్యతలు తీసుకున్నారు. మింత్రా సీఈవోగా నందితా సిన్హా వైదొలగిన తర్వాత, షారన్ పైస్ ఆ బాధ్యతలు చేపట్టనున్నారు. ఆమె రాజీనామాకు కారణాలు ఇంకా వెల్లడికాలేదు. అమెజాన్ ఫ్యాషన్, రిలయన్స్ ఏజియో, నైకా ఫ్యాషన్ , మీషో వంటి ప్లాట్‌ఫామ్‌లకు, మింత్రా ఇండియాలోని ఆన్‌లైన్ ఫ్యాషన్ మార్కెట్‌లో గట్టి పోటీనిస్తుంది.

**ఎవరీ షారన్ పైస్?**

షారన్, ప్రస్తుతం ఫ్యాషన్ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌లో పనిచేస్తున్నారు. బెంగళూరుకు చెందిన మింత్రా ఇ-కామర్స్ రంగంలో దిగ్గజ సంస్థ. క్లియర్ ట్రిప్, ఈకార్ట్, షాప్‌సే వంటివి ఫ్లిప్‌కార్ట్ గ్రూప్‌లోని ఇతర కంపెనీలు. షారన్ పైస్ గతంలో మింత్రాలో లీడర్‌షిప్ రోల్ చేపట్టారు, సుమారు 4 సంవత్సరాల పాటు ఈ కంపెనీకి చీఫ్ బిజినెస్ ఆఫీసర్ గా పనిచేశారు. గత ఏడేళ్లుగా ఫ్లిప్‌కార్ట్ గ్రూప్‌లో వివిధ సీనియర్ రోల్స్‌లో పనిచేస్తున్నారు. ఈ కంపెనీలో చేరకుందు 2014లో ప్రాక్టర్ ఒ గాంబుల్‌లో మేనేజర్ పదవుల్లో పనిచేశారు. ప్రస్తుతం ఈమె నందితా సిన్హా స్థానంలో మింత్రా బాధ్యతలు చేపట్టనున్నారు..

# సింగరేణి కార్మికులకు శుభవార్త

**మొదటి పేజీ తరువాయి..**

యూనియన్ బ్యాంక్ అధికారులతో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. కార్మికులందరికీ జీతాల ఖాతాలు అదే బ్యాంకులో ఉండటంతో, సామాజిక బాధ్యతలో భాగంగా ఈ అదనపు ప్రయోజనాన్ని కల్పించేందుకు బ్యాంక్ అంగీకరించింది.సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఇది వర్తిస్తుంది. ఈ నూతన బీమా విధానం ఈ నెల 1వ తేదీ నుండే అమలులోకి వచ్చింది. దీని కోసం కార్మికులు ఎటువంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ఇది పూర్తిగా ఉచితంగా అందించే సేవ. సింగరేణి వంటి కష్టతరమైన వృత్తిలో ఉన్న కార్మికులకు ఈ పథకం పెద్ద అండగా నిలవనుంది. విధి నిర్వహణలో కాకుండా, ఇంటి వద్ద సహజంగా మరణించినా వారి కుటుంబాలకు ఈ 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందుతుంది. ఇది కార్మిక కుటుంబాల్లో భరోసాను నింపుతోంది. సింగరేణి చరిత్రలో ఇలా సహజ మరణానికి కూడా భారీ మొత్తంలో బీమా వర్తించడం ఇదే తొలిసారి అని కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. యాజమాన్యం , యూనియన్ బ్యాంక్ తీసుకున్న ఈ నిర్ణయంపై కార్మికుల నుండి ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ జగన్

**మొదటి పేజీ తరువాయి..**

స్పందిస్తూ.. "సత్యం, కరుణ ఎప్పటికీ ఓడిపోవన్న గొప్ప నిజాన్ని ఏసుక్రీస్తు పునరుత్థానం మనకు గుర్తు చేస్తుంది. ఈ పండుగ పవిత్రత ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలి" అని ఆకాంక్షించారు. ఈ ఈస్టర్ పర్వదినం ప్రతి ఇంటిని ప్రేమ, శాంతి మరియు శ్రేయస్సుతో నింపాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామాల అభివృద్ధికి దృష్టి సారించాలి !

**మొదటి పేజీ తరువాయి..**

ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. ఏదో చేస్తారన్న నమ్మకం ఉంది. ఇందిరమ్మ ఇళ్లు కావచ్చు, ఇతర అభివృద్ధికావచ్చు గ్రామాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలి. ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యయసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అభివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే రాజధానులపై ఒత్తిడి తగ్గుతంది. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పాటు గ్రామాలు పురోగమిస్తాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి దోహదపడగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. వ్యవసాయ పంటల కొనుగోళ్లను సజావుగా సాగేలా చూడాలి. పంటల విధానంలో మార్పులు రావాలి. ఇవన్నీ జరిగితేనే అనుకున్న అభివృద్ధి స్పాధ్యం కాగలదు.

# వాషింగ్టన్ మేయర్ రేసులో భారత సంతతి మహిళ.. ఎవరీ రిని సంపత్?

**మొదటి పేజీ తరువాయి..**

రిని సంపత్, ఏడేళ్ల వయసులో తల్లిదండ్రులతో కలిసి అమెరికా వెళ్లారు. ప్రస్తుతం 31 ఏళ్ల వయసున్న ఆమె, వాషింగ్టన్ డీసీ మేయర్ పదవికి పోటీ చేస్తున్న తొలి భారత సంతతి మహిళగా నిలిచారు.మేయర్ అభ్యర్థిగా బ్యాలెట్‌లో చోటు దక్కించుకోవడానికి అవసరమైన 4,500 మందికి పైగా ప్రజల సంతకాలను ఆమె సేకరించారు.యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియాలో స్టూడెంట్ బాడీ ప్రెసిడెంట్‌గా పనిచేసిన అనుభవం ఆమెకు ఉంది. ప్రస్తుతం సైబర్ సెక్యూరిటీ నిపుణురాలిగా, 'థారోస్' సంస్థకు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆమె ఎన్నికల ప్రచారం ప్రధానంగా 'మౌలిక సదుపాయాల పరిష్కారం' అనే అంశం చుట్టూ సాగుతోంది. తాను రాజకీయ నాయకురాలిని కాదని, ఏ ప్రత్యేక ప్రయోజన గ్రూపులకూ లొంగిపోనని ఆమె స్పష్టం చేశారు. నగరంలో గుంతలు లేని రోడ్లు వేయడం, పొటోమాక్ నదిలో వ్యర్థాల కలయికను ఆపడం, పెరిగిన ధరలను తగ్గించడం మరియు అత్యవసర సేవలైన 911 వెయిటింగ్ టైమ్‌ను తగ్గించడం వంటి కనీస అవసరాలపైనే తాను దృష్టి పెడతానని ఆమె వాగ్దానం చేస్తున్నారు. కొత్త డీసీని నిర్మించడమే తన లక్ష్యమని ఆమె ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

ఈ మేయర్ ఎన్నికల్లో రిని సంపత్‌తో పాటు జనీస్ లూయిస్ జార్జ్, కెన్యాన్ మెక్‌డఫీ, గ్యారీ గుడ్‌వెదర్, రాబర్ట్ ఎల్ గ్రాస్ మరియు రోండా హామిల్టన్ వంటి ఇతర అభ్యర్థులు కూడా పోటీ పడుతున్నారు. ఒక అవుట్‌సైడర్‌గా రంగంలోకి దిగి, నగర సేవల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని తహతహలాడుతున్న రిని సంపత్, ప్రస్తుత ఎన్నికల్లో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. దక్షిణాసియా నుంచి ఈ స్థాయి పోటీకి వెళ్లిన తొలి మహిళగా ఆమె ఇప్పటికే తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు.

**తేని నుంచి వాషింగ్టన్ వరకు.. రిని సంపత్ అద్భుత రాజకీయ ప్రస్థానం!**

రినీ సంపత్ .. తేనిలో జన్మించారు. ఏడేళ్ల వయసులో ఆమె అమెరికా వెళ్లారు. ప్రస్తుతం ఆమె వయసు 31 ఏళ్లు. ఓ దశాబ్ద కాలం పాటు ఆమె వాషింగ్టన్ డీసీలో ఉన్నారు. ప్రొఫెషనల్‌గా ఆమె ప్రభుత్వ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నారు. సైబర్ సెక్యూర్టీ ప్రొఫెషనల్ కూడా. యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియాలో ఆమె చదువుకున్నది. 2015లో విద్యార్థి సంఘం అధ్యక్షురాలిగా ఆమె జాతీయ దృష్టిని ఆకర్షించారు. యూఎస్సీలో ఉన్న సమయంలో.. విద్యార్థుల హక్కులు, స్వేచ్ఛ గురించి క్యాంపులు ఆర్గనైజ్ చేశారు. వర్ణ వివక్ష, వేధింపులకు వ్యతిరేకంగా పోరాటం చేశారు.రాజకీయంగా ఆమె డెమోక్రటిక్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. 2026 వాషింగ్టన్ డీసీ మేయర్ రేసులో ఉన్నారు. 1975 నుంచి ఇప్పటి వరకు వాషింగ్టన్ డీసీలో డెమోక్రాట్లదే ఆధిపత్యం కొనసాగుతోంది.

# "భారత్‌తో యుద్ధాన్ని కోల్‌కతా వరకు తీసుకెళ్తాం"!

**మొదటి పేజీ తరువాయి..**

గ్యాస్, ఇంధన ధరల (లీటర్ పెట్రోల్ సుమారు ?458 మార్కుకు చేరినట్లు నివేదికలు ఉన్నాయి) నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఆయన ఈ తరహా యుద్ధ ప్రాతిపదికన వ్యాఖ్యలు చేస్తున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు.

తాజాగా సియాల్‌కోట్‌లో జరిగిన ఒక విలేకరుల సమావేశంలో ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. భారత్ తమ దేశంపై తప్పుడు కారణాలతో దాడి చేయడం ఆపరేషన్లకు ప్లాన్ చేస్తోందని ఆరోపించారు. ఒకవేళ ఈసారి భారత్ అటువంటి ప్రయత్నం ఏదైనా చేస్తే, తాము ఊరుకోమని, యుద్ధ రంగం కేవలం సరిహద్దులకే పరిమితం కాదని, అది కోల్‌కతా వరకు విస్తరిస్తుందని చెప్పారు..

**ఆపరేషన్ సిందూర్**

ఖవాజా ఆసిఫ్ చేసిన ఈ వ్యాఖ్యలు, భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన మునుపటి హెచ్చరికలకు ప్రతిస్పందనగా భావిస్తున్నారు. పొరుగు దేశం ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా, మునుపెన్నడూ లేనివిధంగా నిర్ణయాత్మకమైన జవాబు ఉంటుందని రాజ్‌నాథ్ సింగ్ గతంలో పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించారు. గతేడాది ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య నాలుగు రోజుల పాటు తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ రక్షణ మంత్రి చేసిన తాజా వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య మాటల యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేశాయి.

# "నా ఆదేశం ఇదే.. ఎవరి మాట వినొద్దు": కలెక్టర్లకు చంద్రబాబు కీలక ఆదేశాలు

ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలో మత్స్య సంపద పరిరక్షణ మరియు సరిహద్దు వివాదాల పరిష్కారంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కఠిన వైఖరి అవలంబించారు. నెల్లూరు, తిరుపతి జిల్లాల సముద్ర జలాల్లోకి తమిళనాడు మత్స్యకారుల చొరబాటుపై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో, ఆయన జిల్లా కలెక్టర్లకు అత్యంత కీలకమైన, కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు.

**వివాదం నేపథ్యం**

గత కొంతకాలంగా నెల్లూరు, తిరుపతి జిల్లాల తీర ప్రాంతాల్లో ఏపీ మత్స్యకారులకు, తమిళనాడు జాలర్లకు మధ్య ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్నాయి.తమిళనాడుకు చెందిన మత్స్యకారులు నిబంధనలకు విరుద్ధంగా ఏపీ జలాల్లోకి ప్రవేశిస్తూ ఇక్కడి మత్స్య సంపదను కొల్లగొడుతున్నారని స్థానిక జాలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ చొరబాట్ల వల్ల ఇరు రాష్ట్రాల జాలర్ల మధ్య ఘర్షణలు జరిగి శాంతిభద్రతల సమస్య తలెత్తుతోంది.దీనిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి సారించి, అధికారులకు స్పష్టమైన సూచనలు చేసింది. రాష్ట్ర తీరంలోకి ఇతర రాష్ట్రాల జాలర్లను, పడవలను ఏమాత్రం అనుమతించవద్దని ఆదేశించింది. హైస్పీడ్ పెట్రోలింగ్ బోట్లను రంగంలోకి దింపిన సీఎం చంద్రబాబు తీరప్రాంత భద్రతను పటిష్టం చేసేందుకు, అక్రమ చొరబాట్లను అరికట్టేందుకు హైస్పీడ్ పెట్రోలింగ్ బోట్లను రంగంలోకి దింపాలని చంద్రబాబు ఆదేశించారు.తమిళనాడు జాలర్ల అక్రమ చొరబాట్ల అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ మేరకు తమిళనాడు, కేంద్ర ప్రభుత్వాలకు లేఖలు రాశారు.తమిళనాడు పడవలు తరచుగా సరిహద్దులు దాటుతుండటంతో ఏపీలోని స్థానిక జలాల్లో ఉద్రిక్తతలు



పెరుగుతున్నాయన్నారు. ఈ పరిస్థితి నివారించడానికి తమిళనాడు, కేంద్రం జోక్యం చేసుకోవాలని చంద్రబాబు ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి.. సీఎం చంద్రబాబు ఘన నివాళి



భారత మాజీ ఉప ప్రధాని, 'బాబుజీ'గా సుపరిచితులైన బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం (ఏప్రిల్ 5, 2026) ఘన నివాళులర్పించారు. సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ సోషల్ మీడియా వేదికగా స్ఫూర్తిదాయక సందేశాన్ని పంచుకున్నారు.

**చంద్రబాబు సందేశం: "ఆయన ఆశయాలే మాకు స్ఫూర్తి"**

ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆజన్మాంతం పని చేసిన ధీరుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. అంటరానితనానికి వ్యతిరేకంగా విద్యార్థి దశ నుంచే ఉద్యమాలు చేసి జన చైతన్యం తెచ్చిన సామాజిక సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్.

సుదీర్ఘ కాలం పార్లమెంటేరియన్ గా పని చేసి చట్ట సభల్లో తన సత్తా చూపిన ఆయన ఆఖరు క్షణం వరకూ దళిత జాతి సముద్ధరణ కోసమే తపించారు. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తూ ఆయన స్ఫూర్తిని భావితరాలు ముందుకు తీసుకువెళ్లాని కోరుకుంటున్నాను అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# సీనియర్ జర్నలిస్టుకు పరామర్శ



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 5,( చట్టం బ్యూరో):**

కొత్తపల్లి మండలం ఆంధ్రప్రభ రిపోర్టర్ శ్రీనివాస్ ఈ మధ్యకాలంలో గుండెపోటు రావడంతో అనారోగ్యం గురైన శ్రీనివాస్ ను టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జనరల్ సెక్రెటరీ రవీందర్ (ప్రజాక్రాంతి) స్టాఫ్ రిపోర్టర్ సుగుణాకర్ పరామర్శించారు.

---

# ఘనంగా బాబు జాగ్జీవన్ రామ్ జయంతి.

**డి హెచ్ పి ఎస్ దళిత హక్కుల పోరాట సమితి పెగడపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో**




**పెగడపల్లి, ఏప్రిల్ 05 ( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం కేంద్రంలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో డా.బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా నాయకులు ఫోటో కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ. రాజ, రా ల రిజర్వేషన్ల అమలు కోసం నిరంతరం కృషి చేసి పోరాడారు.

1971 లో ఇండో పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా కూడా పనిచేశారు.

జగ్జీవన్ రామ్ గారు అట్టడుగు వర్గాల ప్రజల కోసం విద్యా అవకాశాన్ని కల్పించారు.

జవహర్లాల్ నెహ్రూ హయాంలో తాత్కాలికంగా అతి చిన్న వయసు లో మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు.

అంచలంచేలుగా పైకెదిగి అర్థ శతాబ్దికి పైగా దేశ వ్యవహారాలలో ప్రధాన పాత్ర పోషించారు.

1973 సం " లో ఆంధ్ర యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ పట్టా పొందారు.

ఆనాటి బ్రిటిష్ సైనిక పాలనలో ఒక ఉపాధ్యాయునిగా కొంతకాలం ఉద్యోగం చేసి తదుపరి అట్టి కొలువును వదులుకొని కర్షకునిగా వ్యవసాయం చేసుకుంటూ జీవనాన్ని సాగించారు.

బాబు జగ్జీవన్ రామ్ గారు రక్షణ మంత్రి కాగానే రక్షణ రంగంలో కూడా దళితులకు మొదటి ప్రాధాన్యతని ఇచ్చారు.

30 సం "రాలకు పైగా కేంద్ర మంత్రిగా పని చేశారు.

కలకత్తాలోని బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించారు.

కార్మిక మంత్రిగా బాధ్యతలు చేపట్టి కనీస వేతన చట్టం, ఈ ఎస్ ఐ చట్టం వంటి అనేక కార్మిక సంక్షేమ చట్టాలను తెచ్చారు.

వ్యవసాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టి హరిత విప్లవాన్ని ప్రోత్సహించి దేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చారు.

ఈ యొక్క కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా సహాయకార్యదర్శి శనిగరపు ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షులు రాచర్ల సురేష్, అంబేద్కర్ సంఘము ఉత్సవ కమిటీ చైర్మన్ కొత్తూరి బాబు,డి హెచ్ పి ఎస్ మండల కన్వీనర్ బొమ్మేన పురుషోత్తం. నియోజకవర్గ నాయకులు దీకొండ అజయ్ కుమార్, ఆత్మకూరి రాజేష్, భోగ అంజయ్య, ఆవుల తిరుపతి, దావుల రవీందర్, కొత్తూరి చందు, బొమ్మన రవి, రాచర్ల శ్రీనివాస్, ఎండి , మౌలానా. బండపెల్లి రాజు, తాంద్ర రాజు, తదితరులు పాల్గొన్నారు..

# ఇందుర్తిలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి -- సమతా దివస్ వేడుకలు

**"గ్రీన్ రివల్యూషన్ నుంచి ఇండో-పాక్ యుద్ధం వరకు బాబూజీ కీలక పాత్ర"**

**-డాక్టర్ అందె బుంగ తిరుపతి**



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 5,( చట్టం బ్యూరో)**

కరీంనగర్ జిల్లా, చిగురుమామిడి మండల్,ఇందుర్తి గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్జయంతి (సమతా దివస్)ను అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అందే బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డా. అందే బుంగా తిరుపతి గారు ప్రధాన వక్తగా పాల్గొని విస్తృతంగా ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ బాబూజీ చిన్ననాటి నుంచే అంటరానితనం వంటి సామాజిక అన్యాయాలను ఎదుర్కొంటూ విద్య ద్వారానే ఎదిగిన మహానుభావుడని పేర్కొన్నారు. బనారస్ హిందూ విశ్వవిద్యాలయం మరియు కలకత్తా విశ్వవిద్యాలయాల్లో ఆయన పొందిన విద్య, ఆయనను గొప్ప నాయకుడిగా తీర్చిదిద్దిందని వివరించారు.రాజకీయ రంగంలో ప్రవేశించిన తర్వాత దాదాపు 50 సంవత్సరాల పాటు ప్రజాసేవలో నిలిచిన బాబూజీ, కేంద్ర మంత్రివర్గంలో ఆహార ఉ వ్యవసాయ, కార్మిక, రైల్వే, రక్షణ వంటి కీలక శాఖలను సమర్థవంతంగా నిర్వహించిన అరుదైన నాయకుడని కొనియాడారు.కార్మిక శాఖలో పనిచేసిన సమయంలో కార్మికుల సంక్షేమం కోసం చట్టాలను అమలు చేసి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచారని తెలిపారు. వ్యవసాయ శాఖలో గ్రీన్ రివల్యూషన్‌కు బలమైన మద్దతు ఇచ్చి దేశాన్ని ఆహార లోటు నుంచి స్వయం సమృద్ధి వైపు నడిపించారని చెప్పారు.పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (గ్రాణూ)ను బలోపేతం చేసి పేదలకు తక్కువ ధరలకు ఆహారాన్ని అందించే విధానాన్ని బలంగా అమలు చేశారని పేర్కొన్నారు. రైల్వే శాఖలో ప్రజలకు సౌకర్యాలు పెంపొందించారని వివరించారు.

1971 ఇండో-పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఆయన నాయకత్వం దేశానికి గౌరవాన్ని తెచ్చిందని, భారత సైన్యానికి ధైర్యాన్ని నింపిందని కొనియాడారు. అనంతరం భారత ఉప ప్రధానమంత్రిగా సేవలందించి దేశాభివృద్ధికి కీలక పాత్ర పోషించారని తెలిపారు.అంతర్జాతీయ కార్మిక సంస్థ (xూా)లో అధ్యక్షుడిగా పనిచేసి భారతదేశ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టారని పేర్కొన్నారు.

డా. తిరుపతి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ,విద్య, కృషి, నైతిక విలువలతో ముందుకు సాగాలని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

"బాబూజీ ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ్గ్రాజ అందేస్వామి, చిన్న స్వామి, వార్డ్ సభ్యులు అందే తిరుపతి, అందే సదానందం , బొద్దు ప్రశాంత్ వైస్ ప్రెసిడెంట్ అంబేద్కర్ యువజన సంఘం, అందే సురేష్, చంద్ర మౌళి, మురళి, స్వామి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సైదాపూర్‌లో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 5,( చట్టం బ్యూరో):** సైదాపూర్ మండల కేంద్రములోని,కొత్త బస్టాండ్ ఆవరణలో,భారత స్వాతంత్ర్య సమరయోధులు,భారతదేశ మాజీ ఉపప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతిని అఖిలపక్షం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులార్పించడం జరిగింది ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దళిత నాయకులు మరియు అగ్రగణ్యుడైన రాజకీయ నాయకుడు బాబూజీగా ప్రసిద్ధి చెందిన ఆయన, 30 ఏళ్లకు పైగా కేంద్ర మంత్రిగా పనిచేశారు. సామాజిక సమానత్వం,దళితుల హక్కులు మరియు దేశ నిర్మాణంలో ముఖ్యంగా హరిత విప్లవం,రక్షణ రంగం కీలక పాత్ర పోషించినటువంటి గొప్ప నాయకున్ని ఆదర్శంగా తీసుకోవాలని,ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు మొలుగూరి హరికృష్ణ,మాజీ సైదాపూర్ మాజీ మండల ఎం పీ పీ పొడిశెట్టి వెంకట్రాజం,మాజీ ఎం పీ టీ సీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య,సామాజిక నాయకులు గాదెపాక అశోక్, మాజీ సర్పంచ్ బత్తుల లక్ష్మీ నారాయణ, మాజీ ఎం పీ టీ సీ మండల కొమురయ్య,ఐ కే పీ సీ సీ ఉప్పుల దేవేందర్, గొల్లపెల్లి శ్రీనివాస్, భూక్యా చంద్ర నాయక్, బత్తుల నారాయణ,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

-లి------

# ఇక్కడ చేయనోడు.. అక్కడికి పోయి నీతులు చెబుతున్నాడు.

**కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎంవి రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు**










**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఎప్రిల్ 05,(చట్టం న్యూస్) :** ఇటీవల కేరళ రాష్ట్ర ఎన్నికల సభలో సీఎం రేవంత్ రెడ్డి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ని విమర్శించడం విడ్డూరంగా ఉందని కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎంవి రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తిలో ప్రమాదానికి గురై చనిపోయిన వారు, వికలాంగులైన వారికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా 20 కోట్ల రూపాయలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి సిఎం రేవంత్ రెడ్డి ఇస్తామంటున్నారు తప్ప ఇప్పటివరకు ఇవ్వలేదని చెప్పారు. 2024 జూలై 14 వ తేదీన స్వయంగా వారికి మేము గుర్తు చేస్తే ఈరోజే ఇస్తానని చెప్పారు అది చెప్పి కూడా 20 నెలలవుతున్నా అతిగతి లేదని గీత కార్మికులకు పెన్షన్ 4వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచుతామన్నారు. ఇప్పటివరకు దాని ఊసే లేదని ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని తెలిపారు. కేరళ ఎల్ డి ఎఫ్ ప్రభుత్వం కల్లు గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తుందని దేశంలోనే ఆదర్శవంతంగా నీరా పాలసీ అమలు చేస్తుందని ఒక సామాన్యమైన కల్లు గీత కార్మిక కుటుంబంలో నుండి వచ్చిన కామ్రేడ్ పినరై విజయన్ ను ముఖ్యమంత్రిని చేసిందని 10 సంవత్సరాల పాటు వారు కేరళ ప్రభుత్వం ను విజయపథంలో నడిపారని అన్నారు. దేశంలోనే ఆదర్శవంత రాష్ట్రంగా నిలిపారని అలాంటి గొప్ప వ్యక్తిని రేవంత్ రెడ్డి విమర్శించడం సూర్యునిపై ఉమ్మి వేయడమేనని అన్నారు. ఇలాంటి దిగజారుడు మాటలు కట్టిపెట్టి రాష్ట్రంలో మీరిచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేరళలో తిరిగి మూడోసారి లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ అధికారంలోకి రావాలని ఆశిద్దాం అని అన్నారు.

# వేములవాడలో భీమేశ్వర స్వామి దర్శించుకున్న టీజీఎన్పీడీసియల్ సీఎండీ వరుణ్ రెడ్డి

**ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందిన సీఎండీ**




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 5,( చట్టం బ్యూరో) :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ పుణ్యక్షేత్రంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని టీజీఎన్పీడీసియల్ చైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కర్ణాటి వరుణ్ రెడ్డి ఆదివారం భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న సీఎండీకి అర్చకులు సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో వేద పండితులు వేదోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందజేయగా, సీఎండీ వినయంతో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ సహాయక కార్యనిర్వహణ అధికారి (ఏఈఓ) శ్రీ జి. శ్రవణ్ కుమార్ స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు, వేద పండితులు మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. ఈ పుణ్యక్షేత్ర దర్శనం ద్వారా ప ప్రజల సంక్షేమం, శ్రేయస్సు కోసం వేడుకున్నట్లు సీఎండీ తెలిపారు.

# ఆరోగ్యానికి అద్భుత ఔషధంగా, సర్వరోగ నివారిణిగా తిప్పతీగ

ప్రకృతి ప్రసాదించిన మొక్కలలో తిప్పతీగ చాలా విలువైంది. దీనిని ఆయుర్వేదంలో అమృతవల్లి అని కూడా పిలుస్తారు. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మనల్ని అనేక జబ్బుల నుండి రక్షిస్తాయి. ప్రతిరోజూ ఉదయాన్నే పరగడుపున కొద్దిగా తిప్పతీగ రసాన్ని నీటిలో కలిపి తాగడం వల్ల మన శరీరంలోని విషతుల్యాలు తొలగిపోతాయి. ఇది రక్తాన్ని శు ద్ధి చేయడమే కాకుండా కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. నిత్యం ఒత్తిడితో సతమతమయ్యే వారికి కూడా ఇది ఒక గొప్ప ఉపశమనాన్ని ఇస్తుంది.

## వ్యాధి నిరోధక శక్తి పెంచుతుంది

మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో తిప్పతీగ కీలక పాత్ర పోషిస్తుంది. తరచూ జ్వరం, జలుబు వంటి సమస్యలతో బాధపడేవారికి ఇది ఒక మంచి మందులా పనిచేస్తుంది. ముఖ్యంగా దీర్ఘకాలికంగా వేధించే జ్వరాలను



తగ్గించడంలో దీనికి సాటిలేదు. డెంగ్యూ వంటి వ్యాధులు సోకినప్పుడు రక్తంలోని ప్లేట్‌లెట్స్ సంఖ్యను పెంచడానికి ఆయుర్వేద నిపుణులు దీనిని ఎక్కువగా సిఫార్సు చేస్తారు. ఇది మన కణాలను ఆరోగ్యంగా ఉంచి వైరల్ ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుతుంది.

## ఆరోగ్య ప్రయోజనాల జాబితా

మధుమేహం ఉన్నవారిలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి ఇది చక్కగా సహాయపడుతుంది.

జీర్ణక్రియను మెరుగుపరిచి గ్యాస్ మరియు మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేస్తుంది.

కీళ్ల నొప్పులు మరియు వాపులతో బాధపడేవారికి ఇది అద్భుతమైన ఉపశమనాన్ని ఇస్తుంది.

చర్మ సమస్యలను తగ్గించి ముఖంపై ముడతలు రాకుండా యవ్వనంగా ఉంచుతుంది.

ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరిచి శ్వాసకోశ సమస్యలను అరికడుతుంది.



## చట్టం సాహితీ లోకం
95814 19999




### ఆనంద నిలయాలు

ఆనందం ---
ఇందుకలదా? అందుకలదా? అని
సందేహమే అవసరం లేదు;
ఎక్కడెక్కడ వెతికినా ---
అందందులో విరజిమ్మేదే మహదానందం।

అదిగో ఆనందం ---
మోముల్లో మెరిసే ముద్దు వెలుగు,
నవ్వుల్లో నిండే నిర్భర సంతోషం,
పువ్వుల్లో పరిమళించే పవిత్ర స్పర్శ,
చూపుల్లో చిలికే చినుకుల ప్రేమ।

అదిగో ఆనందం ---
చేతల్లో చిగురించే సహాయం సుగంధం,
రాతల్లో రేగే హృదయ స్పందన,
మాటల్లో ముదురే మాధుర్యం,
మదుల్లో మురిసే మానస గీతం।

అదిగో ఆనందం ---
పెదవుల పలకరింపులో పుడుతుంది,
పరుల పట్ల పరితపనలోనే పెరుగుతుంది,
సహజమైన స్నేహంలో సజీవమౌతుంది,
సహనంలో సార్థకతను
సంతరించుకుంటుంది।

అదిగో ఆనందం ---
బయట వెతికే బంగారం కాదు,
మనసులో ముద్రించే ముత్యం,
మనుగడలో మెరిసే మంగళ దీపం,
మనిషితనానికి మార్గదర్శి దీప్తి।

అదిగో ఆనందం ---
అది ఎక్కడో కాదు...
మనలోనే ఉంది ---
మనతోనే నడిచే సత్యం;
మనసు తెరిస్తే మెరిసే మహోత్సవం!

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం.



## చట్టం సాహితీ లోకం
95814 19999

### హాయిగా నవ్వేసేయ్...!!



కష్టాల్లోనూ...
వెలుగు చూపే చిరుదీపం అది!
మాటలకంటే....
ముందే మదిలో పొంగేది అది!

మందులకన్నా...
మించిన ఔషధం నవ్వే మరి!
మనసులో మబ్బులు
తొలగించే మార్గం నవ్వే మరి!

ఒత్తిడిని దూరం చేసి....
మనసును తేలిక పరిచేది!
చుట్టూ ఉన్నవారిలో
ప్రేమను పంచే పువ్వే అది!

అతి నవ్వు....
కొన్నిసార్లు అపార్థమే సుమా!
కొన్ని సమయాలలో....
ఆ నవ్వు అసౌకర్యమే సుమా!

ఎగతాళి చేస్తే...
అది బాధకు కారణం అగును!
హద్దులో ఉంటే...
అందరికీ ఆనందం అగును!


అందుకే..
పసిపాపలా... స్వచ్ఛంగా
పరుచుకున్న... వెన్నెలలా
మనసు... తేలికపడేలా
నవ్వేసేయ్...! హాయిగా !!

ఈ.వి.వి.యస్. వర ప్రసాద్
కవి, తెలుగు ఉపాధ్యాయుడు
తుని. (కాకినాడ జిల్లా)
కలం పేరు : వరశ్రీ



## చట్టం సాహితీ లోకం
95814 19999

### ప్రకృతి నేర్పే పాఠం.



పరోపకారం పరోపకారం అంటూ వుంటాం.
అదేమీ అర్థంకాని బ్రహ్మ పదార్థం కాదు.
కళ్ళు విప్పి చూస్తే ధ్యాస నిలిపితే
తెలుసుకోవడం తేలికే.

అంతవరకు ఎందుకు ఊహ
తెలిసినప్పటి నుంచీ మనలోనే వుంటుంది.
అది ప్రకృతి మనకు నేర్పే నీతి పాఠం.
పంచ భూతాలు మానవాళికి అందిస్తున్న
సహాయ సహకారాలు ప్రకృతి నీతి పాఠం.

ఏదో ఆశించి మేలు చేస్తే అది పరోపకారం
కాదు.
చేసే సాయం మాటలోకానీ, కార్యంలోకానీ
స్వలాభం వుండరాదు.
అదే పరోపకారం అవుతుంది మనిషి గౌరవం
పెంచుతుంది.

మరి ప్రకృతి ఎలా చేస్తున్నది ఈ పని అని
సందేహమా?
మీరే తెలుసుకోండి.
అడగకుండా వర్షం రూపేణా ఆకాశం మనకు
జలం ఇస్తున్నది.

ఎవరూ కోరకుండా నిప్పు ఎంతటి సాయం
చేస్తుందో అందరికీ తెలుసు.

దాహార్తి తీర్చి జలం మన ప్రాణం
నిలబెడుతుంది.
మనకు ఒక స్థిరత్వం ప్రసాదిస్తుంది భూదేవి.
మన ఊపిరి నిలబెట్టేది వాయువు.

అదీ సంగతి చూశారా నోరులేని ప్రకృతి మనకు
నిస్వార్థంగా ఎంతటి ఉపకారం చేస్తున్నదో.
లోతుగా ఆలోచిస్తే మనిషిగా మనం ఎంతటి
త్యాగ నిరతి గలిగి పరోపకారం చెయ్యాలి.

అవును కదూ.మీరే చెప్పండి.

బాచిరాజు సత్యనారాయణ రావు,
(బా.స.రా)
విజయవాడ.

## చట్టం సాహితీ లోకం
95814 19999

### కృష్ణుడు దేవుడైన, కుచేలుడికి స్నేహితుడే!



విశ్వమంతా విను విధిలో, నేను ఒంటరినై,
నాకు తోడునీడగా నిలిచింది నీవే కదా!

వెన్నంటే ఉంటున్న...కడదాకా వస్తున్న నా
ప్రాణ మిత్రమా!

స్నేహ బంధం మొగ్గతో ప్రారంభమై
మహావృక్షంగా ఎదిగి జీవితాంతం
తోడినిస్తుంది!

కన్నవారితో, కట్టుకున్న వారితో, తోడబుట్టిన
వారికి చెప్పుకోలేని విషయాలను మిత్రులతో
చెప్పుకోవడం మిత్రత్వం గొప్పదనం,
మనోవికాసానికి బంగారు బాటలు వేస్తుంది

ఎవరితోనైనా స్నేహం చేయడం సులభమే,
ఎక్కువ కాలం నిలుపుకోవడమే కష్టం.
మిత్రుడు లేకుండా ఏ మనిషి సంపూర్ణుడు
కాలేడు!

అరమరికలు లేని స్నేహం దేవుడిచ్చిన
వరం, అద్భుతమైన ఆస్తికి మించినది...
స్నేహితుల మధ్య తారతమ్యాలు, కుల,
మత, ప్రాంతీయ భేదాలు లేవు!

ఎంత గొప్ప వారైనా సరే స్నేహితులతో
ఆత్మీయ పలకరింపులు...రే, ఒరే, మె, ఒసే
అనే చనువుతో మాట్లాడే ఉత్సాహం
ఉప్పొంగుతోంది కదా!

ఎంత వయసు పైబడినా, బాల్య మిత్రులను
చూడగానే భావోద్వేగం, సమ్మగిల్లిన కళ్ళతో
చిన్నపిల్లలుగా మారిపోతారు ఇదే కదా
స్నేహంలో ఉన్న మాధుర్యం!

మిత్రమా! కాలాలు మారినా, తరాలు
మారినా, స్నేహం వీడని ఆత్మ
బంధువు,సరైన గమ్య స్థానాలకు చేర్చేది,
సహనం నేర్పేది,క్లిష్టమైన పరిస్థితిలో తోడుగా
నిలిచేది నిజమైన స్నేహితుడే!

దుఃఖంలో ఓదార్చి, చేయూత ఇచ్చేవాడు,
ధైర్యం చెప్పి ముందుకు నడిపించే వాడే
నిజమైన నేస్తం !

ఆనగల్లు మునిరత్నం
శక్యముని ఫౌండేషన్,ఫౌండర్
పూతలపట్టు, చిత్తూరు



## చట్టం సాహితీ లోకం
95814 19999

### చట్టం చాలా పవిత్రమైనది

చట్టం దేవాలయం లాంటిది
చట్టాన్ని గౌరవించడం ధర్మం

ప్రజా సంక్షేమం కోసం
రాయబడినది ఈ చట్టం

ప్రజల హక్కులను
ఎవరు కాలరాయ కుండా
కాపాడేదే భారతీయ చట్టం


ప్రజలంతా చట్ట పరిధిలో
తప్పనిసరిగా నడవండి

చట్టాలను పరిరక్షించడానికి
ప్రతి పౌరుడు ప్రయత్నించాలి

మన చట్టాలను
దుర్వినియోగ పరచవద్దు

చట్టం ఓ అస్త్రం లాంటిది
ఆ అస్త్రాన్ని అవసరానికి
ప్రజలు ఉపయోగించాలి

చట్టం చాలా పదునైనది
అది చాలా పవిత్రమైనది




చట్టాలను అపవిత్రపరచవద్దు
చట్టాలను గౌరవించండి

చట్టం ఎవరికి
చుట్టం కాకూడదు

చట్టాన్ని ప్రతి ఒక్కరు
గౌరవించడం నేర్చుకోవాలి

చట్టం బ్రతికున్నంత కాలం
అంబేద్కర్ బతికే ఉంటాడు

భారత రాజ్యాంగ చట్టం
అందరిదీ అని గుర్తుంచుకోండి
.......................................

రచన.. సొపాటి ప్రభాకర్
తెలుగు తేజం సాహితీ రత్న
నంది అవార్డుల గ్రహీత
బ్రాహ్మణ కోడూరు గ్రామం




## చట్టం సాహితీ లోకం
95814 19999

### పోరాడి అలసిన మనసు.. అవిరైనా ఆశలు..



ఇంతేగా సగటు జీవితం..!?

ప్రతి ఉదయం
కొత్తగా మొదలువుతుందినుకున్నా,

సాయంత్రానికి అదే అలసట
మిగులుతుంది..

గెలుపు
దూరంగా కనిపిస్తుంటే,
ఓటమి దగ్గరగా నిలుస్తుంది ..

నడిచే అడుగులు తగ్గినా,
బతకాల్సిన బాధ్యత మాత్రం ఆగదు..

చిన్న ఆనందాలకోసం పెద్ద బాధలు భరిస్తూ,
స్వప్నల్ని నెమ్మదిగా మౌనంలో దాచుకుంటూ
సగటు మనిషి
జీవితం ముందుకు
సాగుతూనే ఉంటుంది..

చరణం :యస్. రాహుల్ నాయక్
చరవాణి :9912217220
రత్నతండా (వీరబోయినపల్లి )
నల్లగొండ

## చట్టం సాహితీ లోకం
95814 19999

### శ్రమల పొయ్యి :



గ్యాస్‌ల కొలిమి
ఆకలి కడుపులు
నిండని బండలు
నిలవని గ్యాస్ లు
మండని మంటలు
వెలగని పొయ్యిలు
"ఉడకని వంటలు.."
దొరకని సిలిండర్లు
గ్యాసేలేని మంటలు
ఎలా వండేను వంటలు?
వంటింటి ఉపద్రవాలు
గ్యాస్ ల కొరతలు
ఇల్లాలు పొయ్యిబాటలు
యుద్ధం పొరుగు దేశంలో
లేదు గ్యాస్ సొంతింట్లో
మంటేట్టా మండేనుఇంట్లో?
వంటేట్ట వండెను పిల్లలకు?
ఇంట్లో యుద్ధం
నా ఒంట్లో భయం
గ్యాసెక్కడ దొరికేను?
గౌడములో గొడవలు
ఆన్ లైను బుక్కింగ్గులు
ఆగని మాటల యుద్ధాలు!
గ్యాస్ బండల మోతలు
బక్క చిక్కిన
ద్విచక్రవాహనాలు
వంటలు లేవన్నా ఇల్లాలు!
ఆఫీస్ కేట్లేలల్యాన్నభయాలు
లేదు గ్యాస్క్ భరోసా
వంట చెఱుకు కోసం
నాకోచ్చేను ఎసరు ..
ఎక్కడ తెచ్చేదా గ్యాస్? ఎంతకాలం ఈ
గోస..
గ్యాస్ లేస్సల్వాటాయే నాకు!
ఆగిపోతే బాగు యుద్ధం
దేశం తెచ్చుకుంటుంది
దిగుమతి గ్యాస్..
బదులిచ్చిపూచ్చుకోవచ్చు గ్యాస్సిలిండర్లు...
లేదు మరో మార్గం
యిప్పుడే ఆపాలి యుద్ధం

మా ఇంట్లో నేనే
గేలవాలి ఇల్లాలి వద్ద...!
వంటలొండాలి
మా ఇంటి దేవతలు
పిల్లల కడుపులు
నిండాలి ఇప్పుడే...
ఇజ్రాయిలు ఇరాకిద్దాలాగిపోవాలి
గ్యాస్ బండలు దొరకాలి
గ్యాస్ కొరతలు తీరాలి
ఇంటిల్లాపాది సంతోషించాలి..
ప్రపంచ శాంతి వర్ధిల్లాలి.

డాక్టర్ :కందుల సుధాకర్ తెలంగాణ కేసరి
సేవ రత్న,
సోషల్ రిఫార్మర్,
స్వర్ణ నంది అవార్డు గ్రహీత.
ఖమ్మం జిల్లా 9390708322.


## చట్టం సాహితీ లోకం
95814 19999



### విశ్వజనని అమ్మ కవిత

మన్నవ గ్రామంలో జన్మించి
జిల్లెళ్ళమూడిలో ప్రవేశించి
జగజ్జనని జిల్లెళ్ళమూడి అమ్మగా
విశ్వవిఖ్యాత విశ్వజననిగా
పరిచయమై
చిన్న నాటి నుండి
విశిష్ట లక్షణాలు కలిగి
కలికాలంలో ఆకలిపై
యుద్ధం ప్రకటించి
జిల్లెళ్ళమూడిలో
అందరిల్లు స్థాపించి
భక్తులు ఎప్పుడు వచ్చినా
ఇరవై నాలుగు గంటలు
భోజనం పెట్టే ఆలయం
అన్నపూర్ణాలయం స్థాపించి
ఆకలి తీరి అమితానందం పొంది
జీవితాలను ధన్యం
చేసుకొన్న భక్తులు
అమ్మ దర్శనప్రభావం
అని సంతసించిన
వారెందరో

రచన; బొరోతు శంకరరావు
సంస్కృత పండితులు
పాలకొండ
9441806437



# ఐపీఎల్‌లో పోటీ అత్యంత కఠినంగా ఉంటుంది

## ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేళ జయవర్దనే

ఐపీఎల్‌లో తమ జట్టు ఐదు టైటిల్స్ గెలిచిందని, కొన్ని జట్లు ఇంకా ఒక్క ట్రోఫీ కూడా అందుకోలేదని ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేళ జయవర్ధనే అన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌కు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశాడు. గత ఐదేళ్లుగా ముంబై టైటిల్ గెలవలేదు. ఈ విషయాన్ని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. కొన్ని జట్లు ఒక్క టైటిల్ కూడా గెలవలేదని గుర్తు చేశాడు. ఐపీఎల్ 2020 సీజన్‌లో విజేతగా నిలిచిన ముంబై ఇండియన్స్ తర్వాతి ఐదు సీజన్లలో ఫైనల్ చేరలేకపోయింది. ఈ సీజన్‌ను ఘనంగా ప్రారంభించి 14 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన ముంబై ఇండియన్స్.. అదే జోరు కనబర్చాలనే లక్ష్యంతో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌కు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో జయవర్ధనే మాట్లాడాడు. ఐపీఎల్‌లో పోటీ అత్యంత కఠినంగా ఉంటుందని చెప్పాడు.'పది జట్లతో కూడిన ఐపీఎల్‌లో పోటీ చాలా కఠినంగా ఉంటుంది. గత ఐదేళ్లలో మేం టైటిల్ గెలవలేకపోయాం. కానీ ప్లే ఆఫ్స్ రేసులో నిలిచాం. కాబట్టి మేం సరిగ్గా ఆడలేదనే ప్రశ్నే అనవసరం. గత కొన్నేళ్లుగా తమ జట్టు నిలకడగా రాణిస్తోంది. మా ప్రాసెస్‌పై మాకు నమ్మకం ఉంది. ఇక ముందూ భిన్నంగా చేయాల్సిన అవసరం లేదు. ఐదేళ్ల నుంచి మేం టైటిల్ గెలవలేదు. కానీ ఇప్పటికీ ఒక్క టైటిలూ నెగ్గని జట్లూ ఉన్నాయి. కాబట్టి, దాని గురించి మేం ఆందోళన చెందడం లేదు.'అని మహేల జయవర్దనే స్పష్టం చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 162 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(36 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 51) హాఫ్ సెంచరీతో రాణించగా.. రోహిత్ శర్మ(26 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 35) విలువైన పరుగులు చేశాడు. ఢిల్లీ బౌలర్లలో ముఖేష్ కుమార్ రెండు వికెట్లు తీయగా.. లుంగి ఎంగిడి, అక్షర్ పటేల్, విప్రజ్ నిగమ్, నటరాజన్ తలో వికెట్ తీసారు. అనారోగ్యంతో ఈ మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరం కాగా.. సూర్యకుమార్ యాదవ్ తాత్కలిక సారథిగా జట్టును



నడిపిస్తున్నాడు. 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఐదేసి సార్లు విజేతగా నిలవగా.. కేకేఆర్ మూడు టైటిల్స్ అందుకుంది. రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ), డెక్కన్ ఛార్జర్స్, గుజరాత్ టైటాన్స్ ఒక్కో టైటిల్ గెలిచాయి.

95814 19999
చట్టం
సాహితీ లోకం

### ఐస్ క్రీమ్ బండి

ఎండలు మండిపోతున్న వేళలో,
వస్తుంది వీధిలోకి ఐస్ క్రీమ్ బండి.
గంట శబ్దం వినగానే చాలు,
పిల్లలందరూ పరిగెత్తుకు వెళ్తారు దాని దరికి.

?రంగు రంగుల పోస్టర్లతో మెరుస్తూ,
కనువిందు చేస్తుంది ఆ బండి.
వెన్నెల వంటి పాల ఐస్ నుండి,
పుల్ల ఐస్ వరకు అన్నీ ఉంటాయి.

?చాక్లెట్, వెన్నీలా, స్ట్రాబెర్రీ రుచులు,
నోరూరించేలా ఊరిస్తాయి పిల్లల్ని.
కోన్ ఐస్ క్రీమ్ పైన వేసే నట్స్,
మరింత పెంచుతాయి దాని అందాన్ని.

?చిన్నారి చేతుల్లో రంగుల ఐస్,
కరిగిపోతుంటే కలిగే ఆనందం వేరు.
మునివేళ్ళతో పట్టుకుని జుర్రుకుంటే,
ఆ మధురమైన అనుభూతే వేరు.

?వేసవి తాపాన్ని ఇట్టే మాయం చేసి,
మనసుకి హాయిని ఇస్తుంది ఈ బండి.
ఎంత తిన్నా తనివి తీరని మధురం,
మనందరి బాల్యానికి ఇదో మధుర జ్ఞాపకం.

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ,
ఇస్రో, షార్, శ్రీహరికోట
సూళ్లూరుపేట / తిరుపతి జిల్లా



# సంజు శాంసన్‌కు కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మద్దతు

ఐపీఎల్ 2026 సీజన్లో సీఎస్కే తరఫున ఆడుతున్న సంజు శాంసన్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలమవ్వడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాజస్థాన్ రాయల్స్ నుంచి భారీ అంచనాలతో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వచ్చిన సంజు శాంసన్.. ఇప్పటివరకు ఆడిన రెండు ఇన్నింగ్స్‌లలో కేవలం 6, 7 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. 2026 టీ20 ప్రపంచ కప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచిన ప్లేయర్ ఇలా వరుసగా విఫలమవ్వడంతో అభిమానుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. అయితే జట్టు హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మాత్రం తమ ఆటగాడికి పూర్తి మద్దతుగా నిలిచారు. మీడియా సమావేశంలో సంజు శాంసన్ ఫామ్ గురించి అడిగిన ప్రశ్నపై స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పందిస్తూ.. విమర్శకులకు గట్టి సమాధానం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ.. " టీ20 క్రికెట్లో ప్రతి మ్యాచ్‌లోనూ పరుగులు సాధించడం సాధ్యం కాదు. సంజు శాంసన్ ప్రస్తుతం మంచి ఫామ్‌లోనే ఉన్నాడు. నెట్స్‌లో సంజు అద్భుతంగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. కేవలం రెండు ఇన్నింగ్స్‌ల ఆధారంగా సంజు శాంసన్ సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేయలేం.



ఒక్కసారి అతను ఫామ్ అందుకుంటే మ్యాచ్ విన్నర్‌గా నిలుస్తాడు. కాబట్టి సంజు శాంసన్ ఫామ్ గురించి మాకు ఎలాంటి ఆందోళన లేదు" అని స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పష్టం చేశాడు.

గణాంకాలను పరిశీలిస్తే.. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో సంజు శాంసన్ రికార్డు అంత ఆశాజనకంగా లేదు. ఈ స్టేడియంలో ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్‌లలో సంజు శాంసన్ కేవలం 66 పరుగులు మాత్రమే చేశాడు. ఇక్కడ సంజు శాంసన్ సగటు 11 కాగా.. స్ట్రైక్ రేట్ 100గా ఉంది. ఐపీఎల్‌లో కనీసం 5 ఇన్నింగ్స్‌లు ఆడిన స్టేడియాల్లో సంజు శాంసన్‌కు ఇదే అత్యల్ప సగటు కావడం గమనార్హం. అయినప్పటికీ.. సీజన్లో ఇంకా చాలా మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయని.. సంజు శాంసన్ ఖచ్చితంగా పుంజుకుంటాడని సీఎస్కే యాజమాన్యం ధీమా వ్యక్తం చేస్తోంది. గత సీజన్లో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్.. ఈ సీజన్లో కూడా ఆరంభంలోనే వరుసగా రెండు ఓటములను చవిచూసింది. రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ జట్లతో జరిగిన మ్యాచ్‌ల్లో ఓటమి పాలైన సీఎస్కే.. ఇప్పుడు తన తదుపరి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీతో తలపడనుంది. ఆదివారం జరగబోయే ఈ కీలక పోరులోనైనా సంజు శాంసన్ ఫామ్‌లోకి వచ్చి జట్టుకు తొలి విజయాన్ని అందిస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు.

# ఐపీఎల్ వేళ జియో యూజర్లకు బ్యాడ్ న్యూస్..

ఐపీఎల్ 2026 సీజన్ జోరుగా సాగుతున్న వేళ, రిలయన్స్ జియో తన పాపులర్ రూ. 195 క్రికెట్ డేటా ప్యాక్ విషయంలో వినియోగదారులకు ఊహించని షాక్ ఇచ్చింది. గతంలో ఎక్కువ కాలం అందుబాటులో ఉన్న ఈ ప్లాన్ వ్యాలిడిటీని భారీగా తగ్గిస్తూ జియో నిర్ణయం తీసుకుంది.

**ఏమిటీ మార్పు?**

క్రికెట్ అభిమానుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ డేటా ప్యాక్ వ్యాలిడిటీలో జియో కీలక మార్పులు చేసింది. గతంలో ఈ ప్లాన్ 90 రోజుల పాటు అందుబాటులో ఉండేది. ఇప్పుడు దీనిని కేవలం 30 రోజులకు పరిమితం చేశారు. తక్కువ ధరకే ఎక్కువ రోజులు డేటా, సబ్‌స్క్రిప్షన్ వాడాలనుకునే మధ్యతరగతి వినియోగదారులకు ఇది భారంగా మారింది. జట్టు రిజల్ట్స్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

**ప్లాన్ ప్రయోజనాలు (యథావిధిగా)**

వ్యాలిడిటీ తగ్గినా, మిగిలిన ప్రయోజనాల్లో జియో ఎలాంటి మార్పులు చేయలేదు. ఈ



ప్యాక్ ద్వారా వినియోగదారులకు 15+దీ హై-స్పీడ్ డేటా లభిస్తుంది. ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించేందుకు వీలుగా జియోహాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ ప్రయోజనం యథావిధిగా అందుతుంది. జియో టీవీ, జియో సినిమా వంటి ఇతర యాప్స్ యాక్సెస్ కూడా లభిస్తుంది.

**వినియోగదారుల స్పందన**

మెగా టోర్నీ ఐపీఎల్ 2026 జరుగుతున్న సమయంలో ఇలా వ్యాలిడిటీ తగ్గించడంపై సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. గతంలో ఒకసారి రీఛార్జ్ చేసుకుంటే పూర్తి సీజన్ కవర్ అయ్యేదని, ఇప్పుడు ప్రతి నెల రీఛార్జ్ చేసుకోవాల్సి రావడం వల్ల ఖర్చు పెరుగుతుందని యూజర్లు అభిప్రాయపడుతున్నారు.

# బ్లాక్ బస్టర్ ప్రొడ్యూసర్ ఇంట సందడి.. పెళ్లి పనుల్లో బిజీగా బండ్లన్న




టాలీవుడ్ ప్రముఖ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ ఇంట పెళ్లి బాజాలు మోగుతున్నాయి. ఆయన గారాల పట్టి జనని బండ్ల త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన 'పసుపు కుంకుమ' వేడుకకు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

**కుమార్తె వివాహాన్ని ప్రకటించిన బండ్లన్న**

వరుస బ్లాక్‌బస్టర్ చిత్రాలతో నిర్మాతగా తనదైన ముద్ర వేసిన బండ్ల గణేశ్, తన కుమార్తె జనని బండ్ల పెళ్లిపీటలు ఎక్కబోతున్నట్లు అధికారికంగా వెల్లడించారు. తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో ఈ విషయాన్ని తెలియజేస్తూ.. "శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు. ఆ దేవుడి ఆశీస్సులు, మా పెద్దల దీవెనలతో త్వరలో మా ఇంట్లో శుభకార్యం జరగబోతోంది" అని భావోద్వేగంగా రాసుకొచ్చారు.

# ఎల్లమ్మ కథకు దేవిశ్రీ అయితేనే సరిపోతాడు

## క్లారిటీ ఇచ్చిన దర్శకుడు బలగం వేణు






'బలగం' సినిమాతో ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్న దర్శకుడు వేణు ఎల్దండి తన తదుపరి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ'తో మరోసారి భారీ అంచనాలను సృష్టిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ నడుస్తోంది. ఈ సినిమాలో హీరోగా నాని, నితిన్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వంటి స్టార్స్ నటిస్తారని గతంలో ప్రచారం జరిగింది. అయితే అందరినీ ఆశ్చర్యపరుస్తూ, దర్శకుడు వేణు ఈ పాత్ర కోసం దేవి శ్రీ ప్రసాద్‌ని ఎంపిక చేశారు. ప్రపంచవ్యాప్తంగా సంగీత దర్శకుడిగా గుర్తింపు పొందిన దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రంతో హీరోగా కొత్త ప్రయాణం ప్రారంభించ బోతున్నారు. ఇది ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ఈ నిర్ణయంపై వస్తున్న సందేహాలకు దర్శకుడు వేణు క్లారిటీ ఇచ్చారు. సినిమాలో తీసుకునే ప్రతి నిర్ణయం కథకు అనుగుణంగానే ఉంటుంది. 'ఎల్లమ్మ' కథకు ఒక ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్ ఉన్న వ్యక్తి కావాలి. మొదట వేరే నటులను అనుకున్నా? కథ మారుతూ ఉండటంతో దేవి శ్రీ ప్రసాద్ అయితేనే సరిపోతారని భావించాం అని తెలిపారు. కథలోని సహజత్వం , భావోద్వేగాలను ప్రేక్షకులకు బలంగా చేరవేయడానికి దేవి సరైన ఎంపికగా కనిపించారని ఆయన వివరించారు. బలగంతో గ్రామీణ భావోద్వేగాలను అద్భుతంగా చూపించిన వేణు? 'ఎల్లమ్మ'లో కూడా అదే మట్టి వాసనను తెరపై ఆవిష్కరించబోతున్నారు. ఈ సినిమా కూడా ఎమోషనల్ డ్రామాగా ఉండబోతుందని సమాచారం. సంగీత దర్శకుడిగా ఎనలేని క్రేజ్ సంపాదించిన దేవి శ్రీ ప్రసాద్‌ని నటుడిగా ఎలా చూపిస్తారు? ఆయన పాత్రలో ఎంతవరకు ఒదిగిపోతారు? అన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. టాలీవుడ్‌లో కొత్త ప్రయోగాలలు ఎప్పుడు అందరిలో ఆసక్తిని కలిగిస్తుంటాయనే విషయం మనకు తెలిసిందే. ఈ క్రమంలో వేణు దేవి శ్రీ ప్రసాద్ కాంబినేషన్ ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# ఐదు భాషల్లో సినిమాలతో లేడీ సూపర్ స్టార్ బిజీ బిజీ

దక్షిణాది సినీ పరిశ్రమలో 'లేడీ సూపర్ స్టార్' నయనతార, ఇప్పుడు ఏకంగా ఐదు భాషల్లో సినిమాలు చేస్తూ భారతీయ చిత్ర పరిశ్రమలో తన హవా కొనసాగిస్తున్నారు. మలయాళంలో మొదలైన ఆమె ప్రయాణం, ఇప్పుడు బాలీవుడ్ వరకు చేరింది.

నయనతార అసలు పేరు డయానా మరియం కురియన్. 2003లో మలయాళ చిత్రం 'మనసీనక్కరే'తో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన ఆమె, అతి తక్కువ సమయంలోనే తెలుగు, తమిళ పరిశ్రమల్లో టాప్ హీరోయిన్‌గా ఎదిగారు.

తెలుగు తమిళ్, హిందీ సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంది ఈ చిన్నది. అలాగే మలయాళంలోనూ సినిమాలు చేస్తుంది. ఇప్పటికే రెండు సినిమాలను లైనప్ చేసింది. ఇక ఇప్పుడు కన్నడ భాషలోనూ నటిస్తుంది. ఇలా ఐదు భాషల్లో నటిస్తూ యమా బిజీగా ఉంది ఈ అందాల తార.

'అయ్యా' సినిమాతో కోలీవుడ్‌లోకి అడుగుపెట్టి, అక్కడ 'లేడీ సూపర్ స్టార్' అనే బిరుదును సంపాదించుకున్నారు. షారుఖ్ ఖాన్ సరసన 'జవాన్' సినిమాతో హిందీ ప్రేక్షకులను పలకరించి, మొదటి సినిమాతోనే అక్కడ భారీ క్రేజ్ సంపాదించారు.

ఆ తర్వాత సరోగసీ ద్వారా ఇద్దరు తల్లిదండ్రులు అయ్యారు. వీరికి కవలలు. ప్రస్తుతం సౌత్ లో అత్యంత రెమ్యునరేషన్ తీసుకుంటుంది నయనతార. ఒక్కో సినిమాకు 20 నుంచి 25 కోట్ల రూపాయలు వసూల్ చేస్తుంది. రీసెంట్ డేస్ లో నయన్ సినిమాల స్పీడ్ పెంచేసింది.


నయనతార కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటనకు ప్రాధాన్యమున్న పాత్రల్లోనూ మెప్పించారు. 2011లో వచ్చిన 'శ్రీరామరాజ్యం' సినిమాలో సీతగా ఆమె నటనకు ఫిలింఫేర్ అవార్డు లభించింది.

'అయ్యా' ఆమె తొలి తమిళ చిత్రం. 2011లో 'శ్రీరామరాజ్యం' సినిమాలో ఆమె నటనకుగాను ఫిలింఫేర్ అవార్డు ఆడుకుంది. 2011కి ముందు నయనతార క్రిస్టియన్. 2011లో క్రిస్టియన్ మతాన్ని విడిచిపెట్టి హిందూ మతాన్ని స్వీకరించింది. నయనతార 2022లో దర్శకుడు విఘ్నేష్ శివన్‌ని పెళ్లాడింది.

క్రైస్తవ కుటుంబంలో జన్మించిన నయనతార, 2011లో హిందూ మతాన్ని స్వీకరించారు. సుదీర్ఘ కాలం ప్రేమలో ఉన్న తర్వాత, 2022లో దర్శకుడు విఘ్నేష్ శివన్ ను వివాహం చేసుకున్నారు.

నయనతార అసలు పేరు డయానా మరియం కురియన్. 2003లో 'మనసీనక్కరే' అనే మలయాళ చిత్రంతో సినీ ప్రయాణం మొదలుపెట్టింది. మలయాళంలో కొన్ని సినిమాలు చేసిన తర్వాత తెలుగు, తమిళ చిత్రాల వైపు అడుగులేసింది.

ప్రస్తుతం నయనతార ఏకకాలంలో ఐదు భాషల్లో నటిస్తున్నారు. తెలుగు తమిళ్, హిందీ సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉన్నారు.. అలాగే మలయాళంలోనూ సినిమాలు చేస్తుంది. ఇప్పటికే రెండు సినిమాలను లైనప్ చేసింది. ఇక ఇప్పుడు కన్నడ భాషలోనూ నటిస్తుంది. ఇలా ఐదు భాషల్లో నటిస్తూ యమా బిజీగా ఉంది.



Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999